# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 156, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -17 - ఆగష్టు - 2025


## ట్రంప్-పుతిన్ భేటీపై భారత్ హర్షం

అలస్కాలో జరిగిన ట్రంప్-పుతిన్ భేటీని స్వాగతించిన భారత్




శాంతి కోసం ఇరు దేశాధినేతల చొరవ అభినందనీయం అని వెల్లడి

ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని పిలుపు

## తుంగభద్ర.. భయపెడుతున్న గేట్ నం. 19.. ఏ క్షణాన ఏమవునో?




బళ్లారి: ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల ఉమ్మడి నీటి ప్రాజెక్టు అయిన తుంగభద్ర డ్యాంనకు మరో ముప్పు ముంచుకొచ్చింది. తుంగభద్ర ఆనకట్టలోని 19 నంబరు గేటుకు ఇటీవల మరమ్మతులు నిర్వహించారు. అయితే ఈ గేట్ గత ఏడాది ఆగస్టు 10 న కొట్టుకుపోయింది. దీంతో అప్పటి నుండి తాత్కాలిక స్టాప్-లాగ్ గేట్‌ను ఏర్పాటు చేసి,

## భారత గగనతలానికి 'సుదర్శన చక్రం'... ఇక శత్రువుల ఆటలు సాగవు!




ప్రధాని మోదీ ప్రకటించిన 'మిషన్ సుదర్శన్ చక్ర' దేశానికి బహుళస్థాయి గగనతల రక్షణ కవచం

2035 నాటికి దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు భద్రత




## రేవంత్ రెడ్డి చదివింది చంద్రబాబు స్క్రిప్టే: జగదీశ్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం
- చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టునే రేవంత్ చదువుతున్నారని ఆరోపణ
- బనకచర్ల కుట్రకు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు
- గోదావరి జలాలపై మరో ప్రాజెక్టు కట్టేందుకు యత్నం

## కాళేశ్వరంపై సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్.. ముఖ్య నేతలతో కేసీఆర్ కీలక భేటీ

- హరీశ్ రావు, వినోద్ కుమార్ తదితర నేతలతో కేసీఆర్ సమాలోచనలు
- ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టే అంశంపై చర్చ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన కేసీఆర్




హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికలో ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రిహరీశ్‌రావు, పలువురు ఉన్నతాధికారులపై కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. వీటిని తిప్పికొట్టేందుకు

## భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

- ★ భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు
- ★ ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ★ 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు
- ★ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలి




హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి.

## స్వదేశానికి తిరిగి వస్తున్న వ్యోమగామి శుభాన్షు శుక్లా

భారత్ కు బయలుదేరిన వ్యోమగామి శుభాన్షు శుక్లా..

ప్రధాని మోదీని కలిసే అవకాశం

ఐఎస్ఎస్‌కు వెళ్లొచ్చిన తొలి భారతీయుడిగా ఘనత

41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా గుర్తింపు







## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు... పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?

మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు

## భారత్‌పై టారిఫ్‌లు.. మెత్తబడిన ట్రంప్.. ఆంక్షలు ఉండకపోవచ్చని సంకేతం




రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ఊరట

భారత్ ఇప్పుడు రష్యాకు కీలక ఆయిల్ క్లయింట్ కాదన్న ట్రంప్

సెకండరీ టారిఫ్‌లు విధించకపోవచ్చని సంకేతాలు

అమెరికా నుంచి భారీగా చమురు, గ్యాస్ కొంటున్న భారత్

ఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు.

## ఉచిత ప్రయాణం పేరుతో మహిళలను దారుణంగా మోసం చేశారు: వరుదు కల్యాణి




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ పథకం పేరుతో కూటమి ప్రభుత్వం మహిళలను దారుణంగా మోసం చేసిందని, వారి ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేసిందని ఆరోపించారు. మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ ఆమె ఘాటుగా స్పందించారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి






## ఏపీలో ఎల్లుండి మరో అల్పపీడనం... రెండు అల్పపీడనాలతో విస్తారంగా వర్షాలు




- ★ వాయువ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం
- ★ రానున్న మూడు రోజులు కోస్తాంధ్రకు భారీ వర్షాలు
- ★ రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు జల్లుల అంచనా
- ★ మంగళవారం వరకు మత్స్యకారులకు వేటపై నిషేధం

## సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్: షర్మిల




- ★ సీఎం చంద్రబాబు ప్రజలను ఘోరంగా మోసం చేశారని షర్మిల ఆరోపణ
- ★ ఏడాది పాలనలో హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ధ్వజం
- ★ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మహిళలకు సాయం హామీలు గాలికి

## ట్రంప్-పుతిన్ భేటీపై భారత్ హర్షం

ఢిల్లీ: ప్రపంచ శాంతి స్థాపన దిశగా అమెరికా, రష్యా అధ్యక్షులు తీసుకున్న చొరవను భారత మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై భారత ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇరు దేశాధినేతల నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ, ఈ చర్చలు సానుకూల వాతావరణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఈరోజు ఒక ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న వివాదానికి వీలైనంత త్వరగా ముగింపు పలకాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఇందుకు చర్చలు, దౌత్యపరమైన మార్గాలే అత్యంత కీలకమని పునరుద్ఘాటించింది. అలస్కా సమావేశంలో ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల్లో పురోగతిని భారత్ అభినందిస్తున్నట్టు పేర్కొంది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద శక్తుల మధ్య సంప్రదింపులు జరగడం అంతర్జాతీయంగా శాంతియుత వాతావరణాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. ఎలాంటి సమస్యనైనా సామరస్యపూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే విధానానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేసింది.

## తుంగభద్ర.. భయపెడుతున్న గేట్ నం. 19.. ఏ క్షణాన ఏమవునో?

మొదటి పేజీ తరువాయి

అయితే ఈ గేట్ గత ఏడాది ఆగస్టు 10 న కొట్టుకుపోయింది. దీంతో అప్పటి నుండి తాత్కాలిక స్టాప్-లాగ్ గేట్‌ను ఏర్పాటు చేసి, పనులు నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పుడిది లీక్ కావడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గడగ్ సమీపంలోని అదవి సోమాపుర వద్ద గల ఈ 19వ నంబరు గేటు స్థానంలో 49 టన్నుల కొత్త స్టీల్ గేట్‌ను తయారు చేసి, 2025 జూన్ 2025 చివరిలో ఆ ప్రదేశానికి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుత వర్షాకాలంలో నీటి మట్టాలు ఎక్కువగా ఉండటం వల్ల, ఈ గేట్‌ను ఇన్‌స్టలేషన్ చేసే ప్రక్రియ ఈ ఏడాది నవంబర్‌కు వాయిదా పడింది. ఇంతలో మరో ఆరు క్రస్ట్ గేట్లు వాటి నిర్మాణ బలాన్ని 90 శాతం వరకు కోల్పోయాయి. ఈ 33 గేట్లలో 18 గేట్లను అత్యవసరంగా భర్తీ చేయాల్సిన అవసరం ఏర్పడింది. అధికారులు వచ్చే ఏడాది జూన్ నాటికి అన్ని గేట్ల నిర్మాణ, మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని నిర్ణయించారు. వరదనీటి కారణంగా డ్యాంకి అమర్చిన 4, 6, 11, 18, 20, 24, 27 నంబర్ల క్రస్ట్ గేట్లు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఈ గేట్లు నాలుగు అడుగుల మేర తెరచి ఉంచారు. డ్యాంకు వరద పెరుగుతున్నందున ఎక్కువ నీటిని వదిలేందుకు ఈ క్రస్ట్ గేట్లు మరింత ఎత్తు పెంచేందుకు వీలు కావడం లేదు. మరోవైపు ఈ గేట్లు వరద ఉధృతికి కింది భాగంలో వంగిపోయాయి. దీనిపై డ్యాం సేఫ్టీ నిపుణ ఇచ్చిందని కర్ణాటక మంత్రి శివరాజ్ తంగడిగి తెలిపారు. ప్రభుత్వం కొత్త గేట్ల తయారీకి రూ. 60 కోట్లతో టెండర్ పిలిచింది. భద్రతను దృష్టిలో ఉంచుకుని 80 టీఎంసీలకి మించి డ్యాంలో నీటిని నిల్వ ఉంచకూడదని అధికారులు నిర్ణయించారు. ఈ సీజన్‌లో ఇప్పటికే ప్రాజెక్ట్ నుంచి 135 టీఎంసీల నీరు కిందకు వదిలారు. అలాగే 24 టీఎంసీల నీటిని వినియోగించారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 23,295 క్యూసెక్కులు ఉన్నాయి. ఔట్ ఫ్లో 23,193 క్యూసెక్కులుగా ఉంది. ఈ గేట్లు దెబ్బతినడంతో పరివాహక ప్రాంతంలోని రైతుల్లో ఆందోళన నెలకొంది.

## కాళేశ్వరంపై సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్.. ముఖ్య నేతలతో కేసీఆర్ కీలక భేటీ

మొదటి పేజీ తరువాయి

అప్పటి ఇరిగేషన్ మంత్రిహరీశ్‌రావు, పలువురు ఉన్నతాధికారులపై కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. వీటిని తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లో హరీశ్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్ తదితర ముఖ్య నేతలతో నిన్న సమావేశమయ్యారు. ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిలిచిపోయిన ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేలా సుప్రీంకోర్టులో పిటిషన్ వేసే అంశంపై కేసీఆర్ చర్చించినట్టు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై కూడా కేసీఆర్ ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం నివేదిక, అసెంబ్లీ సమావేశాలు, ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం, దానిని అధిగమించేందుకు ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై కూడా కేసీఆర్ చర్చించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై కూడా సమాలోచనలు జరిపినట్టు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశాన్ని కేటీఆర్ చూసుకుంటారని కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది.

## రేవంత్ రెడ్డి చదివింది చంద్రబాబు స్క్రిప్టే: జగదీశ్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి సొంత ఆలోచనలతో మాట్లాడటం లేదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టును యథాతథంగా చదువుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు పూర్తిగా 'బనకచర్ల కుట్ర'కు అనుకూలంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. పొరుగు రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన అలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి, చంద్రబాబు డైరెక్షన్‌లో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. గోదావరి జలాల వినియోగంపై కూడా ఆయన స్పందించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదావరి నీటిపై కొత్తగా మరో ప్రాజెక్టు నిర్మించడానికి ఏమాత్రం అవకాశం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ, కొత్త ప్రాజెక్టుల గురించి మాట్లాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి




రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలి. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలి.

## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు... పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరంప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మూర?త్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి... పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భారత గగనతలానికి 'సుదర్శన చక్రం'... ఇక శత్రువుల ఆటలు సాగవు!



ఢిల్లీ: భారత రక్షణ వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. దేశ గగనతలాన్ని శత్రు దుర్భేద్యంగా మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక 'మిషన్ సుదర్శన చక్ర'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న (శుక్రవారం) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కింద దేశవ్యాప్తంగా బహుళ-స్థాయి గగనతల, క్షిపణి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2035 నాటికి దేశంలోని ప్రతి పౌరుడికి, కీలకమైన మౌలిక సదుపాయాలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే ఈ బృహత్తర కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. పాకిస్థాన్‌తో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న మూడు నెలల తర్వాత ఈ కీలక ప్రకటన రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ప్రతి పౌరుడికీ రక్షణ లభించాలి. శత్రువు ఏ సాంకేతికతతో దాడి చేసినా, దాన్ని అధిగమించే టెక్నాలజీ మన దగ్గర ఉండాలి" అని స్పష్టం చేశారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు ఉపయోగించిన సుదర్శన చక్రంలా, ఈ వ్యవస్థ కూడా శత్రు లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని ఆయన అన్నారు.

### అసలేంటి 'సుదర్శన చక్రం'?

'మిషన్ సుదర్శన చక్రం' అనేది కేవలం ఒక ఆయుధం కాదు. ఇదొక సమీకృత, అత్యాధునిక రక్షణ కవచం. ఇందులో భాగంగా అంతరిక్ష ఆధారిత వ్యవస్థలు, శక్తిమంతమైన రాడార్లు, అత్యాధునిక సెన్సార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు, భూమి, సముద్రం నుంచి ప్రయోగించగల ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా నిర్మిస్తారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, మతపరమైన కేంద్రాలు, ఇతర కీలక పౌర, సైనిక స్థావరాలను శత్రువుల క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాల దాడుల నుంచి కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ వ్యవస్థ ద్వారా ముప్పును ముందుగానే పసిగట్టి, గగనతలంలోనే దానిని నిర్వీర్యం చేస్తారు.

### రక్షణతో పాటు ప్రతిదాడి సామర్థ్యం

ఈ మిషన్ కేవలం రక్షణకే పరిమితం కాదు, శత్రువుపై బహుళ రెట్ల శక్తితో ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. ఇందులో భాగంగా భారత అమ్ములపొదిలోకి కొత్త తరం క్షిపణులను చేర్చనున్నారు. 500 కిలోమీటర్ల పరిధి కలిగిన 'ప్రళయ్' క్వాసీ-బాలిస్టిక్ క్షిపణి, 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సబ్‌సోనిక్ లాంగ్-రేంజ్ క్రూయిజ్ క్షిపణి వంటివి ఈ వ్యవస్థలో భాగం కానున్నాయి. అంతేకాకుండా, ఇప్పటికే భారత త్రివిధ దళాలకు వెన్నెముకగా ఉన్న బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి పరిధిని 450 కిలోమీటర్ల నుంచి 800 కిలోమీటర్లకు పెంచే ప్రక్రియ కూడా కొనసాగుతోంది.

### ఇప్పటికే నిరూపితమైన పటిష్ట వ్యవస్థ

భారత్ ఇప్పటికే తన గగనతల రక్షణ సామర్థ్యాన్ని పలుమార్లు నిరూపించుకుంది. ఇటీవల భారత వాయుసేన చీఫ్ ఎ.పి. సింగ్ వెల్లడించిన దాని ప్రకారం, రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ... పాకిస్థాన్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను, ఒక భారీ నిఘా విమానాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల దూరంలోనే గుర్తించి కూల్చివేసింది. అలాగే, మే 7-10 తేదీల్లో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ డ్రోన్లు, చైనా క్షిపణుల దాడులను భారత రక్షణ వ్యవస్థలు విజయవంతంగా తిప్పికొట్టాయి. ఈ అనుభవాల పునాదిపై 'సుదర్శన చక్రం'ను మరింత పటిష్ఠంగా నిర్మించనున్నారు.

### భవిష్యత్ ప్రణాళికలు

ఈ మిషన్‌లో భాగంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పలు కీలక ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. 'ప్రాజెక్ట్ కుశ' పేరుతో స్వదేశీ లాంగ్-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిస్సైల్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ఇది 150 కి.మీ., 250 కి.మీ., 350 కి.మీ. దూరంలోని శత్రు లక్ష్యాలను అడ్డుకోగలదు. దీని మొదటి దశ 2028-29 నాటికి అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. దీనితో పాటు, 2,000 కిలోమీటర్ల దూరంలోని బాలిస్టిక్ క్షిపణులను వాతావరణం లోపల, వెలుపల ధ్వంసం చేయగల రెండంచెల బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థ మొదటి దశకు త్వరలో ఆమోదం లభించనుంది. గత ఏడాది 5,000 కిలోమీటర్ల పరిధి గల అణు క్షిపణులను సైతం ఎదుర్కోగల రెండో దశ బీఎండీ పరీక్ష విజయవంతమైంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే, భారత గగనతలం అక్షరాలా అభేద్యంగా మారుతుంది.

## 'రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది'



హైదరాబాద్: తనకు మంత్రి పదవిని ఆశజూపి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీలోని పెద్దలపై పదే పదే విమర్శల చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం క్రమశిఓణ కమిటీకి చేరింది. ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా జర్నలిస్టులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను రాజగోపాల్‌రెడ్డి ఖండించారు. సోషల్ మీడియా జర్నలిస్టులను టార్గెట్ చేసి మాట్లాడటం సీఎం రేవంత్‌కు తగదని, దీన్ని తెలంగాణ సమాజం సహించదన్నారు. ఈ విషయంపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. 'రాజగోపాల్‌రెడ్డి ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటాం. రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీకి ఆదేశించా. రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది' అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయం లో త్వరలోనే క్లారిటీ వస్తుందన్నారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అంటూ ఇటీవల వచ్చిన వార్తలపై మహేష్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మనలో ఒక భాగమని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదన్నారు.

### మంత్రి పదవిపై ఉన్న మోజు అభివృద్ధిపై లేదు

యాదాద్రి భువనగిరి జిల్లా: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న మోజు నియోజకవర్గం అభివృద్ధిపై లేదని విమర్శించారు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి. ' 20 నెలల్లో మునుగోడులో ఒక్క శంకుస్థాపన కూడా చేయలేదు. కేసీఆర్ నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మేమే. ప్రభుత్వం సహకరిస్తలేదని రాజగోపాల్ రెడ్డి అంటున్నాడు. మీ అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఒక్కసారైనా నియోజకవర్గం తీసుకొచ్చావా. మునుగోడుకు రాజగోపాల్ నేనే మంత్రి.. నేనే రాజు అని అనుకుంటున్నాడు. మంత్రులను ఎంపీలను ఎవరిని కూడా రానివ్వకుండా చేస్తున్నాడు..కలలో కూడా మంత్రి పదవి కోసం రాజగోపాల్ కలవరిస్తున్నాడు. మంత్రి పదవి పై ఉన్న మోజు ఈ ప్రాంత అభివృద్ధిపై లేదు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వాన్నే విమర్శిస్తే నీకు నిధులు ఎవరు ఇస్తరు' అని ప్రశ్నించారు.

## స్వదేశానికి తిరిగి వస్తున్న వ్యోమగామి శుభాన్షు శుక్లా

ఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి పయనమయ్యారు. అంతరిక్ష యాత్ర తర్వాత తొలిసారిగా భారత్‌కు వస్తున్న ఆయన, రేపు (ఆదివారం) ఇక్కడ అడుగుపెట్టనున్నారు. అనంతరం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యే అవకాశాలున్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. భారత్‌కు బయల్దేరిన విషయాన్ని శుభాన్షు శుక్లా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోను పోస్ట్ చేస్తూ, తన కుటుంబ సభ్యులు, స్నేహితులను కలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆగస్టు 23న జరగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో కూడా ఆయన పాల్గొంటారని సమాచారం. ఈ ఏడాది జూన్‌లో యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుభాన్షు బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. ఈ మిషన్‌కు చీఫ్ పైలట్‌గా వ్యవహరించిన ఆయన, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు ఉన్నారు. ఈ సమయంలో 60కి పైగా కీలకమైన శాస్త్రీయ ప్రయోగాలలో పాలుపంచుకుని, జులై 15న సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. ఈ యాత్రతో శుభాన్షు శుక్లా అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నారు. 41 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. 1984లో రాకేశ్ శర్మ సోవియట్ యూనియన్ మిషన్‌లో భాగంగా రోదసిలోకి వెళ్లారు. అంతేకాకుండా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా కూడా శుభాన్షు నిలవడం విశేషం.

## భారత్‌పై టారిఫ్‌లు.. మెత్తబడిన ట్రంప్.. ఆంక్షలు ఉండకపోవచ్చని సంకేతం

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు. రష్యా ఇప్పటికే భారత్ రూపంలో ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. పుతిన్‌తో భేటీ కోసం అలాస్కా పర్యటనకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ మాట్లాడారు. "పుతిన్ ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయారు. అదే భారత్. ఆ దేశం సుమారు 40 శాతం చమురును కొనుగోలు చేసేది" అని ఆయన అన్నారు. "ఒకవేళ నేను సెకండరీ టారిఫ్‌లు విధించాల్సి వస్తే, అది వారికి చాలా నష్టం కలిగిస్తుంది. అవసరమైతే నేను ఆ పని చేస్తాను. బహుశా ఆ అవసరం రాకపోవచ్చు" అని ట్రంప్ వివరించారు. వాస్తవానికి, ఆగస్టు 27 నుంచి భారత్‌పై 25 శాతం సెకండరీ టారిఫ్‌లు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అలాస్కాలో ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు సఫలం కాకపోతే భారత్‌పై ఆంక్షలు మరింత పెరగవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా ఈ వారం మొదట్లో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.మరోవైపు, భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అమెరికా నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లను గణనీయంగా పెంచింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య అమెరికా నుంచి భారత్ చమురు, గ్యాస్ దిగుమతులు 51 శాతం పెరిగాయి. అలాగే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ దిగుమతులు 2.46 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది గతేడాది 1.41 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించడం ట్రంప్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి కావడంతో భారత్ చర్యలు సానుకూల ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆంక్షల ప్రతిపాదన అన్యాయమని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. తమ దేశ ఆర్థిక భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించేందుకు 2025 నాటికి ఇంధన దిగుమతులను 25 బిలియన్ డాలర్లకు పెంచుతామని ప్రధాని నరేంద్ర మోదీ గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చారు. రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ, ఇంధన వనరులను వైవిధ్యపరుస్తున్నామని న్యూఢిల్లీ స్పష్టం చేసింది.

## సామాన్యుడికి జీఎస్టీ రిలీఫ్..

మొదటి పేజీ తరువాయి

అలాగే దేశాన్ని సోలార్, గ్రీన్ హైడ్రోజన్ శక్తి దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. అణుఇంధనంలో కూడా వేగంగా ఎదుగుతున్నామన్నారు. ఈ క్రమంలోనే అణు విద్యుత్ ఉత్పత్తిరంగంలో ప్రయివేటు పెట్టుబడలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. డీజిల్, పెట్రోల్ దిగుమతుల కోసం దేశం లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, కొత్త ఇంధనాలను ఉత్పత్తి చేయడం ద్వారా ఈ దిగుమతులను తగ్గించడమే తమ లక్ష్యమని తెలియజేశారు. ప్రధాని మోడీ వెలువడిన తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జీఎస్టీకి సంబంధించి కీలక ప్రకటన చేసింది. జీఎస్టీలో ఇకమీదట రెండు శ్లాబులు ఉంటాయని, కొన్ని రకాల ఉత్పత్తులకు మాత్రమే ప్రత్యేక రేట్లు ఉంటాయని పేర్కొంది. కొత్త జీఎస్టీ నిర్మాణం ప్రస్తుత 5, 12, 18, 28 శ్లాబ్ ను భర్తీ చేస్తుంది. వచ్చే నెలలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై మరింత స్పష్టత వెలువడనుంది.

### 99 శాతం వస్తువులు 5 శాతం పరిధిలోకి..

కేంద్ర ప్రభుత్వం చేయనున్న జీఎస్టీ సంస్కరణల్లో 5 శాతం, 18 శాతం పన్ను రేట్లను మాత్రమే ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సున్నా జీఎస్టీ పన్ను నిత్యావసర ఆహార పదార్థాలపై, 5 శాతం రోజువారీ వినియోగ వస్తువులపై, 12 శాతం ప్రామాణిక వస్తువులపై, 18 శాతం ఎలక్ట్రానిక్స్, సేవలపై, 28 శాతం లగ్జరీ, ఆల్కాహాల్, ధూమపానం వంటి సిన్ గూడ్స్ పై వసూలు చేస్తున్నారు. కొత్తగా ప్రతిపాదించిన జీఎస్టీ విధానంలో రెండు శ్లాబ్లు, లగ్జరీ, సిన్ గూడ్స్ పై 40 శాతం ప్రత్యేకరేటు ఉంటుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే, ప్రస్తుతం 12 శాతం శ్లాబ్లోని 99 శాతం వస్తువులు 5 శాతం బ్రాకెట్ కు, 28 శాతం వద్ద వసూలు చేస్తున్న దాదాపు 90 శాతం వస్తువులు, సేవలు 18 శాతం పన్ను రేటుకు మారుతాయి. 40శాతం ప్రత్యేక జీఎస్టీ శ్లాబ్ ఏడు రకాల వస్తువులపై మాత్రమే విధించే అవకాశాలు ఉన్నాయి. అందులో పొగాకు కూడా ఉంటుందని తెలుస్తోంది.

## ఏపీలో ఎల్లుండి మరో అల్పపీడనం... రెండు అల్పపీడనాలతో విస్తారంగా వర్షాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ కీలక వర్ష సూచన జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో ఆగస్టు 18, సోమవారం నాటికి మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉన్న అల్పపీడనానికి ఇది తోడవడంతో, రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ అల్పపీడనాల ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదవుతుందని ఆయన అంచనా వేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున, మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం నాటి వాతావరణ పరిస్థితులపై మాట్లాడుతూ, ఉత్తర కోస్తాలోని అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు ఉంటాయని వివరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఉచిత ప్రయాణం పేరుతో మహిళలను దారుణంగా మోసం చేశారు: వరుదు కల్యాణి

మొదటి పేజీ తరువాయి

దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి మహిళలను వంచించారని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీకి 16 రకాల బస్సులు ఉంటే కేవలం 5 రకాల బస్సుల్లో, అదీ కొన్ని ప్రాంతాలకే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారని అన్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం, అన్నవరం వంటి పుణ్యక్షేత్రాలకు ఈ పథకం వర్తించకపోవడంతో రెండున్నర కోట్ల మంది మహిళలను మోసం చేసినట్లేనని ఆమె పేర్కొన్నారు. లగేజీతో మహిళలు పది, పదిహేను బస్సులు మారుతూ తిరుపతి వెళ్లడం సాధ్యమేనా అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అంటే 'చీటింగ్ మాస్టర్'గా మారిందని, కూటమి ప్రభుత్వం 'కోతల ప్రభుత్వం'గా తయారైందని వరుదు కల్యాణి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అంతకుముందు లోకేశ్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలపైనా కల్యాణి తీవ్రంగా స్పందించారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేశ్‌కు ఉందా అని నిలదీశారు. "మీ మేనత్తలు ఎప్పుడైనా మీ నాన్నకు రాఖీ కట్టారా? మీ ఇంటి శుభకార్యాలకు వారిని పిలిచారా? హెరిటేజ్‌లో వారికి ఎంత వాటా ఇచ్చారు?" అని వరుస ప్రశ్నలు సంధించారు. పది కోట్లు ఖర్చు పెట్టి పవన్ కల్యాణ్ తల్లిని లోకేశ్ తిట్టించలేదా అని కూడా ఆమె ఆరోపించారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ తమ ప్రత్యేక విమానాల ఖర్చులు తగ్గించుకుంటే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించవచ్చని వరుదు కల్యాణి సూచించారు.

## సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్: షర్మిల

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని, ఇది ప్రజలను ఘరానా మోసం చేయడమేనని ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.



"సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యింది సీఎం చంద్రబాబు గారూ? 20 లక్షల ఉద్యోగాలు అన్నారు... ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3 వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా? అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారు. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి! 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం హాస్యాస్పదం. చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసం. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం... అమలు మాత్రం అరచేతిలో వైకుంఠం" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
WWW. SUBHODAYAMDAILY.COM
ఆదివారం - 17- ఆగష్టు- 2025

## నూతంగి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమ, దారపనేని



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు నూతంగి వెంకట నరసింహారావు శ్రీమతి లక్ష్మి కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం లో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతంగి వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులను అక్షింతలతో ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బరాయుడు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్ నూతంగి వారి కుటుంబ సభ్యులు, దేవరపు వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరి వీధి వారి కుటుంబ సభ్యులు,గడుపూటి వారి కుటుంబ సభ్యులు, గడ్డం వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతంగి నరసింహారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## కనిగిరి మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన....

### యారవ, పాలపర్తికి అభినందనలు తెలిపిన పందిటి హరీష్ మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ యారవ రమాశ్రీనివాస్, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లులకు వారి పదవి ప్రమాణ స్వీకారం పూర్తయిన సందర్భంగా పందిటి హరీష్ గారు మరియు ఆర్యవైశ్య



సంఘం నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో శాలువులు, గౌరవ స్మారకాలు, పుష్పగుచ్ఛాలు సమర్పించి వారిని కొత్త బాధ్యతలకు విజయవంతమైన ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. పందిటి హరీష్ గారు మాట్లాడుతూ "ఈ పదవి కేవలం గౌరవం మాత్రమే కాదు, పెద్ద బాధ్యత కూడా. రైతుల సంక్షేమం కోసం మీరు చేపట్టే ప్రతి ప్రయత్నం సమాజానికి మేలే చేస్తుంది. రైతు సంతోషమే దేశాభివృద్ధికి మూలాధారం. మీ నిర్ణయాలు, చర్యలు రైతుల జీవితాలను ప్రభావితం చేస్తాయి. "పామూరు మండలంలో రైతుల సమస్యలు వినిపించే వేదికగా, వాటికి తక్షణ పరిష్కారం చూపే కేంద్రంగా మార్కెట్ కమిటీ (%ాావీజ%) నిలవగలదు. గోదాములు, మౌలిక సదుపాయాలు, సురక్షిత నిల్వ, సరైన ధరల అమలు ఇలా ప్రతి అంశంలో సమర్థవంతంగా ఉంటే రైతుల సంక్షేమం మరింత బలపడుతుంది. ఈ పదవులు మీ చేతుల్లో ఉన్నప్పుడు, రైతుల కోసం తీసుకునే ప్రతి చర్య, నిర్ణయం బాధ్యతతో నిండినదిగా ఉండేలా చూడగలరు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కోట నరసింహారావు, పెసల నరసింహారావు, గాదంశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మినారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, గుబ్బ అఖిల్, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డెలివరి యాప్ ఆఫీసు ప్రారంభించిన యర్రగొండపాలెం యస్సై పి. చౌడయ్య



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన డెలివరీ యాప్ ఆఫీస్ ను ప్రారభించిన యర్రగొండపాలెం ఎస్సై పి.చౌడయ్య . యువత తమ కాళ్ళమీద వారేనిలబడలనే తపనతో ఆదాయార్జనలో భాగంగా యువకులు ఓకల్ డెలివరీ యాప్ కార్యాలయ వస్తు రవాణా సేవలు పట్టణంలో ప్రవేశ పెట్టడం మంచిపరణామమని యర్రగొండపాలెం మండలం సబ్ ఇన్స్పెక్టర్ పి. చౌడయ్య అన్నారు.యర్రగొండపాలెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ దగ్గర కూరగాయల మార్కెట్ ఎదురుగా ఓకల్ దెవివరి యాప్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓకల్ 4 ద్వారా సేవలను వినియోగదారుల ఇల్లు లేదా ఆఫీస్ వరకు అందించనుందిని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో ఎన్నో డెలీవరి యాప్ ఆఫీసులు ఉన్నయని వాటన్నింటిల్లోకన్న ఓకల్ 4 డెలివరి యాప్ రవాణా సెవల్లో నాణ్యత పెంచాలని తెలిపారు. ఈ కార్యాక్రమంలో పట్టణం లోని పెద్దమసీదు ఇమామ్ హిదయతుల్లా, వైసీపీ రాష్ట్ర ముస్లీం విభాగపు నాయకులు సయ్యద్ జబీవుల్లా, రిపోర్టర్ షమీముల్లా లతో పాటు ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

## అనంతగిరి క్షేత్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, వైభవంగా రుక్మిణిదేవి-శ్రీకృష్ణుల కళ్యాణ మహొత్సవం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేలు పట్టణంలోని పడమట దిశగా ఉన్నటువంటి అనంతగిరి క్షేత్రం నందు శ్రీకృష్ణ గీతామందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొనిశ్రీ కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని తెల్లవారుజామునండి ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోవిళ్ల సుబ్బారెడ్డి,సెక్రటరీ, బోవిల్ల నందగోపాల్ రెడ్డి, క్యాషియర్స్ చెన్ను పల్లె రమణారెడ్డి, గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు రుక్మిణీదేవి, శ్రీకృష్ణుల కళ్యాణ మహొత్సవం వేద పండితుల మధ్య కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని మౌనానంద స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ స్వామివారి సన్నిధిలో వేకువ జాము నుండి సుప్రభాత సేవ, అభిషేకం, శాశ్విత సభ్యుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం గణపతి హెూమం, శ్రీ సూక్తం,పురుష సూక్తం,రుద్ర హెూమం, నవగ్రహ హెూమం స్వామివారికి నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తుల నడుమ రుక్మిణీదేవి - శ్రీకృష్ణుల కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల తో ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఉట్టి కార్యక్రమం అనంతరం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. పారాయణం స్వామివారి ఊరేగింపు కార్య క్రమాలను నిర్వహించినట్లు అర్చకులు పసుపుల నరహరి, పసుపుల విష్ణు, ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య రిటైర్డ్ సూపర్డెంట్ ఎస్ బి వి ఆర్ కాలేజ్, కమిటీ ప్రెసిడెంట్ బోవిల్ల సుబ్బారెడ్డి రిటైర్డ్ తెలుగు పండిట్, సెక్రటరీ బోవిల్లా నందగోపాల్ రెడ్డి,ట్రెజరీ క్యాషియర్ చెన్నుపల్లి రమణారెడ్డి గోనుగుంట వెంకట సుబ్బారెడ్డి, బేరం రామలక్ష్మారెడ్డి ధనమ్మ,బోవిల్ల సుబ్బారెడ్డి లక్ష్మీదేవి కుడమలచిన్నపరెడ్డి లక్ష్మీదేవి, బోవిల్ల సుబ్బారెడ్డి లక్ష్మీదేవి,భోగపత్తినదశరథ రామయ్య పూజారి సుబ్బమ్మ,మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, గంగసాని సాంబశివారెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదుపరులు పాల్గొన్నారు.

## ఏవీఆర్ పాఠశాల, బద్వేల్‌లో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఏవీఆర్ పాఠశాల బద్వేల్ శాఖలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాన్ని దేశీయ సంప్రదాయ వైభవంతో, భక్తి, ఆనందపూర్వకంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు రాధా వేషధారణలో పాల్గొని తమ అమాయకపు చిరునవ్వులతో, అందమైన అలంకరణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జీవితం నిజాయితీ, ధైర్యం, భక్తి, కరుణ వంటి సద్గుణాలను స్ఫూర్తి పరచే నైతిక మార్గదర్శకమని, ఇలాంటి పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను యువతకు పరిచయం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో భజనలు, రాసలీలా వంటి సంప్రదాయ నృత్యాలు, శ్రీకృష్ణుని జీవితంలోని ముఖ్య ఘట్టాలను ప్రతిబింబించే ఝాంకీలు, అలాగే ఉత్సాహభరితమైన దహీ హండి కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం అందరూ కలిసి ప్రసాదం పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. భక్తి, సాంస్కృతిక గర్వం, ఉత్సాహంతో నిండిన ఈ వేడుక, హాజరైన వారందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచింది..




## చింతలపూడ ప్రమాణస్వీకారాల సందడి



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఎన్నికైన వారితో ప్రమాణస్వీకారాలు చేపిస్తున్న ప్రజా ప్రతినిధులు. అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అంటున్న అప్కాబ్ చైర్మన్ తో పాటు,చింతలపూడి ఎమ్మెల్యే. రోషన్ కుమార్. కామవరపుకోట మండలం తడికలపూడి చైర్మన్ తూత బాలాజీ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్. నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేపించి సొసైటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్న జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. సొసైటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తే, ప్రతిఫలం ప్రతి రైతు ఇంటికీ చేరుతుందన్న ఎమ్మెల్యే రైతుల అవసరాలు, సమస్యలు తెలుసుకొని ప్రగతికి పునాది వేసే విధంగా పని చేయాలని సూచించిన మాజీ ఎమ్మెల్యే మురళి,రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని రైతుల అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా పని చేస్తామన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురవాయిగూడెంలో ఆర్అండ్‌బి రోడ్డుపై అక్రమ కట్టడాలు



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం ఏలూరు ప్రధాన రహదారి సమీపంలోని గురవాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆర్అండ్‌బి రహదారిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా, అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే, గురవాయిగూడెంలోని కోతమేటి దూరంలో ఉన్న మద్ది ఆంజనేయస్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయం మధ్యనున్న రహదారిపై కొంతమంది ఆక్రమణదారులు దిమ్మలు వేసి కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పలుమార్లు ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.అంతేకాకుండా, ఆర్అండ్‌బి శాఖ ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం ధ్వంసం చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు జంగారెడ్డిగూడెం నుండి కాలినడకన వచ్చే భక్తులు ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, రానున్న రోజుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు తక్షణమే స్పందించి, రహదారిపై జరుగుతున్న అక్రమ కట్టడాలను తొలగించి, భక్తులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రమజీవుల సమరసంకారావం పేరుతో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు




ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా స్థానిక చింతలపూడి సిపిఐ కార్యాలయంలో ఆగస్టు 20 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో జరుగు బహిరంగ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబురావు పిలుపునిచ్చారు.. ఈరోజు స్థానిక చింతలపూడి సిపిఐ కార్యాలయం నందు మహాసభల పోస్టర్ను ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తొర్లపాటి బాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు కావస్తున్న నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను రైతాంగానికి అమలు చేస్తానన్న స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయకుండా కార్మికులకు వ్యతిరేకంగా ప్రైవేటీకరణ విధానాలను అవలంబిస్తున్న ఎన్డీఏ కూటమి విధానాలకు వ్యతిరేకంగా మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం నుంచి నిధులను రాబట్టకుండా విభజన హామీలను అమలు జరపకుండా కేవలం కేంద్రం నుంచి అప్పులు తీసుకురావడంతోనే సరిపెట్టుకుంటున్నటువంటి విధానాల మీద ఎన్నికల ముందు అన్ని పక్షాలకు ఎన్నో హామీలను ఇచ్చి ఇప్పుడు సూపర్ సిక్స్ లో కొన్నిటిని మాత్రమే అమలు జరుగుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేస్తూ వేలాదిమంది కార్మికుల ఉపాధిని కాలరాస్తున్న విధానాలు పోలవరం అమరావతికి కేంద్రం నుంచి నిధులు రాబట్టడం కోసం ఇంకా అనేకమైన సమస్యలపై ఈ రాష్ట్ర మహాసభల్లో చర్చించి పోరాట మార్గాలను ఎంచుకోవడం కోసం ఈ రాష్ట్ర మహాసభలు దోహదపడతాయని ఈ రాష్ట్ర మహాసభలు జయప్రదానికి రాష్ట్ర ప్రజానీకం అంత హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణలో సిపిఐ నాయకులు కంచర్ల గురవయ్య దంతా కృష్ణ ఎస్కే కాలేశా ఎం అలెగ్జాండర్ కొవ్వూరు కృష్ణ ఇస్తరాకులు వెంకటేశ్వరరావు తాడిగడప మాణిక్యాలరావు గంధం అంజమ్మ ఎం లక్ష్మణరావు తక్కలపాటి ప్రసాద్ రావు తదితరులు హాజరయ్యారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండల తూర్పు కట్ట కింద పల్లి గ్రామంలో శనివారం ఆత్మ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టి అబ్రహం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది మినుము పంటలో మేలైన యాజమాన్యం పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు భూసార పరీక్షలు ఫలితాలు ఆధారంగా ఎరువులు ఉపయోగం వివిధ పంటలకు సంబంధం ఉందని తెగుళ్ల నివారణ అధిక దిగుబడి సాధించుటకు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్ యామిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ మద్దిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె వెంకట భవన వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ వధువును ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు తదుపరి జొన్న బట్ల సాయి వరుణ్ తేజ వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని సాయిని ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నీరుకట్టు నాయబ్ రసూల్, ఇంద్ల నరసింహారావు, పుప్పాల రామ్మూర్తి, నల్లబోతుల చిన్న నారాయణ, ఇర్రి వినోద్, నిమ్మకాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మద్దిశెట్టి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న.... మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, బైరెడ్డి జయరాం రెడ్డి



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణానికి చెందిన మద్దిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి మరియు బైరెడ్డి జయరాం రెడ్డి పాల్గొని వధువు మద్దిశెట్టి వెంకట భవన ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరికుటి హనుమంతరావు, గడ్డం వెంకటేశ్వర్లు, నరేష్, మద్దిశెట్టి వెంకటస్వామి, మద్దిశెట్టి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురం మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు శుభోదయం న్యూస్ (సైదాపురం): సైదాపురం మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థుల నడుమ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసి వందేమాతర గీతం తో ప్రారంభించి వారికి స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి 1947 కి పూర్వం బ్రిటిష్ వారి పాలనలో భారతీయులు అనుభవించిన చిత్రహింసలు వివరించి తరువాత 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వాతంత్రం రావడానికి ఎంతో మంది స్వాతంత్ర సమరయోధుల ప్రాణత్యాగఫలమే ఈ స్వాతంత్రం అని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఎమ్మార్వో ఎం. సుభద్ర ఆధ్వర్యంలో మరియు ఎం. డి. ఓ కార్యాలయంలో రవీంద్రబాబు మరియు ఎం. ఈ. ఓ సుప్రియ గారు మరియు మండల జడ్పీటీసీ పోలయ్య గారు మరియు పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ క్రాంతి కుమార్ గారు, పంచాయతీ ఆఫీసులో ప్రెసిడెంట్ వి. శారద గారు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రావణి గారు ఎస్. యు. ఓ. వెంకటేశ్వర్లు సూపర్వైజర్ జె. పద్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు చాక్లెట్స్ పంచి జనగణమన జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించినారు.

## లింగసముద్రంలో కృష్ణాష్టమివేడుకలు



లింగసముద్రం, మండల రిపోర్టర్ – కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రంలోని గోపాల్ నగర్ గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిగినాయి మొదటిగా పూజా కార్యక్రమం జరగగా అనంతరం అన్నప్రసరణ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం సందర్భంగా లింగసముద్రం మండలం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు స్నేహానికి,వాగ్దానానికి,ధర్మానికి,ప్రతిక, అని శ్రీకృష్ణ భగవానుడు దుష్ట, రక్షణ, శిక్షణ కోసమే ఈ భూమి మీద అవతరించిన పురుషుడిని కొనియాడారు అదేవిధంగా మట్లే వేణుగోపాల్ మాట్లాడుతూ, మానవ మనుగడికి భగవద్గీతను ప్రబోధించిన మహానీయుడు శ్రీకృష్ణ పరమాత్ముడని, మనలోనే కల్మసాన్ని తొలగించి సన్మార్గంలో నడిపించే దైవమే శ్రీకృష్ణుడని కొనియాడారు ఈ కార్యక్రమా నిర్వాకుడు పెన్నా రమణయ్య, కే వీర ప్రసాదు , ఆవుల కొండలరావు, గంగాడి మహేంద్ర, గోగుల కోటేశ్వరరావు, మరియు శ్రీ గోకుల యాదవ్ సంఘంలోని కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది.

## కాకుమాని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న... ఉప్పలపాటి హరిబాబు నర్సింగ్ సాంబయ్య వరికుటి చిరంజీవి తోట రవికుమార్



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ కాకుమాని ప్రసాద్ ధర్మపత్ని వెంగమ్మ కుమార్తె హర్షిని వేడుకల్లో పాల్గొన సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, హాస్పిటల్స్ చైర్మన్ నర్సింగ్ సాంబయ్య, టిడిపి నాయకులు వరికుటి చిరంజీవి, బూతు ఇంచార్జ్ తోట రవికుమార్, హర్షినిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామవరపుకోట మండలం సొసైటీ చైర్మన్ ల ప్రమాణ స్వీకారంలో అప్కాబ్ చైర్మన్ వరాల జల్లు



ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్) : ఏలూరు జిల్లా కామవరపు కోట స్థానిక కామవరపుకోటలో రైతన్నల సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘంటా మాధవరావు... అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అంటున్న అప్కాబ్ చైర్మన్ తో పాటు,చింతలపూడి ఎమ్మెల్యే. కామవరపుకోట లాక్స్ సొసైటీ చైర్మన్ ఘంటా మాధవరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్. నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేపించి సొసైటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్న జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. సొసైటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తే, ప్రతిఫలం ప్రతి రైతు ఇంటికీ చేరుతుందన్న ఎమ్మెల్యే సొసైటీ అభివృద్ధి చెందడానికి సహకరించగలరు అని అడిగిన వెంటనే మీకు ఏ సహాయం కావాలన్న కాదనకుండా చేస్తాను అని హామీ ఇచ్చారు, మూత పడిన పెట్రోల్ బంక్ పునః ప్రారంభం నకు కృషి చేస్తాను అన్నారు, రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని రైతుల అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా పని చేస్తామన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ బిహారి వాజపేయి జీవితం దేశంలోని యువతకి స్ఫూర్తిదాయకం

కామవరపుకోట మండల

బీజేపీ అధ్యక్షులు ఎస్.ఆర్.ఆర్.ఎల్.ఎస్.ఎన్ రాజు



ఏలూరు జిల్లా, కామవరపుకోట ప్రతినిధి (శుభోదయం న్యూస్): మూడు పర్యాయాలు భారత ప్రధానిగా దేశానికి సేవలందించిన భారతరత్న అటల్ బిహారి వాజపేయి జీవితం దేశంలోని యువతకి స్ఫూర్తిదాయకమని కామవరపుకోట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఎస్.ఆర్.ఆర్.ఎల్.ఎస్.ఎన్ రాజు అన్నారు.శనివారం ఆయన జయంతి సందర్భంగా కామవరపుకోటలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజపేయి పరిపాలన కాలంలో అనేక ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టాడం జరిగిందని ముఖ్యంగా కొన్ని ప్రభుత్వరంగ సంస్థలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడం అలాగే ప్రభుత్వ వృధాఖర్చులను తగ్గించడం వంటి అనేక సంస్కరణలు అమలు చేశారు అన్నారు.బీజేపీ మండల యువ మోర్చా అధ్యక్షుడు నందూరి భాను మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు అభివృద్ధి చెందిన రోడ్లలో సగం వరకు వాజపేయి నేతృత్వంలోని ఎన్.డి.ఎ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి చెందినవే అని అన్నారు.పార్లమెంట్ లో భారత మాజీ ప్రధానమంత్రి నెహ్రూ సైతం వాజపేయి ప్రసంగాలను శ్రద్ధగా విని అభినందించే వారు అని ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఘంటా సురేష్ కుమార్,విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కాకి సురేష్ కుమార్,సీనియర్ బీజేపీ నాయుకులు వాసా విశ్వనాధం,నల్లూరి శివ రామ కృష్ణ, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్త చెలికాని భాస్కరావు, మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు భారతల వర ప్రసాద్, బీజేపీ నాయుకులు రెబ్బ ప్రసాద్ ,డాక్టర్ రాంబాబు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలపాటి దిన్నెలో అన్నదాన కార్యక్రమం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు యువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్ కుమార్



తనకల్లు, మండల రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్): పాలపాటి దీన్నె ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులకు అన్నదానం చేయడం అనేది భారతీయ సంస్కృతిలో చాలా పవిత్రమైనది. అలాంటి పవిత్రమైన అన్నదాన కార్యక్రమాన్ని శ్రావణమాసం నాలుగవ శనివారం సందర్భంగా నల్లచెరువు మండలంలోని శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు గాలివీటి వెంకటరమణ నాయుడు,తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్ కుమార్, కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఆనందాన్ని, సంతృప్తిని కలిగించే ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, ఆ దేవుడి ఆశీస్సులతో ఇలాంటి కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చామని తెలిపారు. దేవుడి మీద ఉన్న అపారమైన భక్తిశ్రద్ధలతో ఉదయాన్నే పరగడుపున దేవస్థానంకు వచ్చి దేవుడు దర్శనం అనంతరం ఆకలితో ఉన్న భక్తులకు ఆహారం అందించే గొప్ప కార్యమే ఇలాంటి అన్నదాన కార్యక్రమం. ఇలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించే వ్యక్తులకు సంతృప్తిని ఇవ్వడమే కాకుండా వారి కుటుంబాలను సంతోష పెడుతుందని అక్కడ భోజనాలు తిన్న భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గాలివీటి వెంకటరమణ నాయుడు,కావాడి ప్రవీణ్ కుమార్ లకు వారి కుటుంబాలకు ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారి కుటుంబాలు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

## ఆ రోడ్డున వెళ్లాలంటే కంపు! కంపు ! దుర్గంధం వెదజలుతున్న తొండమాన్ పురం రోడ్డు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని తొండమాన్ పురం మార్గంలో వందల సంఖ్యలో గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుంటారు.దీనికి తోడు వెంకన్న దర్శనానికై వందల సంఖ్యలో భక్తులు రాకపోకలు జరుగుతుంటాయి.అయితే ఆ మార్గంలో ఉన్న రెండు దళితవాడలు ముందు చెత్తా చెదారాలు పేరుకుపోయి మురికి నీరు నిల్వ ఉండడం వలన దుర్గంధం వెదజల్లడంతో పాటు వర్షపు నీరు కూడా చేరుతున్నది. భక్తులు పరిసర ప్రాంత ప్రజలు ముక్కులు మూసుకొని ప్రయాణాలు సాగించాల్సి వస్తుంది.ఎంతో కీర్తి ప్రతిష్టలు ఉన్న తొండమాన్ పురం మార్గంలోని ఎగువీధి అరుంధతివాడ దళితవాడల వద్ద దుస్థితి ఇది.నిత్యం ఈ మార్గంలోని తొండమాన్ పురం ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులు,రాజకీయ నాయకులు వచ్చి వెళుతుంటారు అయితే కుళ్ళిన ఈ చెత్తా చెదారాలు,మురికి నీరు శుభ్రం చేయడం గురించి పట్టించుకోకపోవడం దారుణమని పలువురు పేర్కొన్నారు.దీనికి తోడు ఎగువవీధి వీధి దళితవాడ ముందు ముందు ఉన్న ప్రధాన రోడ్డు లోతట్టుగా ఉండడంతో చిన్న చినుకు పడ్డా మోకాళ్ళలోతు నీరు నిల్వచేరి వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అధికారులు స్పందించి ఎగువ వీధి దళితవాడ అరుంధతి వాడల వద్ద ప్రధాన రోడ్డుపై ఉన్న చెత్తా చెదారాలు తొలగించి మురుగు నీరు నిల్వ చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి, భాగ్యమ్మ దంపతులకు ఘనంగా సన్మానం



ఆమడగూరు, శుభోదయం న్యూస్ : మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాల నిర్మాణాల కోసం కర్ణాటక రాష్ట్రంలోని చిక్బల్లాపూర్ జిల్లా, చిలగట్టు తాలూకా, సాల మేకులపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి , భాగ్యమ్మ దంపతులు శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథుల గృహాలకు ఒక అదనపు గది నిర్మాణానికి అయ్యే ఖర్చు ఏడు లక్షలా యాభై వేల రూపాయలు విరాళం అందజేసిన ఆలయ ధర్మ కర్త పోట్టా పురుషోత్తం రెడ్డి అలయ కమిటీ సభ్యులకు గత మూడు రోజుల క్రితం గదుల నిర్మాణానికి తక్షణ సహాయంగా రెండు లక్షల రూపాయలు ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి, భాగ్యమ్మ దంపతులు అందజేయడం జరిగింది. ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి, భాగ్యమ్మ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు శనివారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిత ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి లు ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి, భాగ్యమ్మ దంపతులకు స్వాగతం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో వారికి పూలమాలవేసి దుశ్యాలవతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాలకు సాయం అందజేసిన ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి, భాగ్యమ దంపతులకు, కుటుంబ సభ్యులకు అలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆమడగూరు లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు!



ఆమడగూరు, శుభోదయం న్యూస్: మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి శ్రీకృష్ణుని ప్రతిమతో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని వేషధారణతో ఉన్న ప్రతిమలను మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల్లో చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణతో అలంకరించుకొని చిన్నారుల బుడిబుడి నడకలు తో పాటు శ్రీకృష్ణుడే దిగివచ్చిన విధంగా ఉన్న వేషధారణను చూసి పలువురు భక్తులు చిన్నారులను ఆశీర్వదించారు. శ్రీకృష్ణుడి అలంకరణలో ఉన్న చిన్నారులను వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. అనంతరం భక్తులు పలు గ్రామాల్లో తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అందంగా వైభవంగా జరిగాయి.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలలో టీడీపీ బి.సి విభాగం నాయకులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాల పక్కన ఉన్న శ్రీకృష్ణ మందిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి,చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దివ్యాశీస్సులు అందించమని ప్రార్థించారు.ధర్మ సంస్థాపనార్థం భువిమీద అవతరించి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ గావించిన అవతార పురుషుడైన శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతతో రాజనీతి, స్నేహధర్మం, స్వజన రక్షణ, శాంతి, బోధించి జగద్గురువుగా వినుతికెక్కాడని ప్రస్తుతించారు.సమస్త జీవుల పట్ల, ప్రకృతి పట్ల శ్రీకృష్ణుడు చూపించిన ఆదరణ మనిషి కర్తవ్యాన్ని బోధిస్తుందని, గోవుల కాపరిగా వాటిని సంరక్షించిన తీరు మరింత ప్రత్యేకంగా చెప్పుకోవాలని, నేటికీ శ్రీకృష్ణుడి ప్రతిమలో చాలా చోట్ల గోవు మనకు కనిపించడం జీవులతో శ్రీకృష్ణుడికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి, బి.సి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, కామేష్ యాదవ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నారాయణ యాదవ్, రామకృష్ణ యాదవ్, దొరైరాజ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాఘవులు యాదవ్, సుధాకర్, బత్తెయ్య, సుబ్బు, సోమశేఖర్, మురగయ్య, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : తనకల్లు కొక్కంటి క్రాస్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి కదిరి నియోజకవర్గం వెంకట ప్రసాద్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మహిళలు ఈ సందర్భంగా తనకల్లు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం మహిళల్లో సంతోషం రాష్ట్రంలో 2024 లో ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఉచిత బస్సు శ్రీ శక్తి పథకాన్ని ఒక పండగ వాతావరణం లో మహా కూటమి ప్రభుత్వం ప్రారంభం ఇచ్చింది రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు . మహిళలకు ఏ కష్టము రాకుండా మహిళల కలలో ఆనందం చూడాలని ఈ ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లచ్చని మహిళలకు ఇంత అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కదిరి నియోజక గౌరవ శాసనసభ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారికి మహిళలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం మహిళలు శారద రాణి సుజాత భారతి లక్ష్మీదేవి వెంకటరమణమ్మ మాలతి సింగల్ విండ్ ప్రెసిడెంట్ కె వెంకటరమణ మార్కెట్ యార్డ్ చైర్మన్ జై కుమార్ నాయక్ యూనిట్ ఇన్చార్జ్ పులి మహేష్ వేణుగోపాల్ నాయుడు చిన్న గోవిందు నాగరాజు పూల రమేష్ లక్ష్మన్న జిలేబి వెంకటరమణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా దేవుని దర్శించుకున్న కానాల మల్లికార్జున్ రెడ్డి....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని ముడుమాల లోని శ్రీకృష్ణ ఆలయం, మఠంలోని కాలజ్ఞాని శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి, జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న మండల తెదేపా నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి. చిత్రంలో కాజీపేట సహకార సంఘం చైర్మన్ హరినాధ రెడ్డి, మైదుకూరు మండలం శెట్టివారిపల్లె నాయకుడు శివశంకర్ రెడ్డి కూడా ఉన్నారు. అనంతరం వారు మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , సహకార సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి తో కూడా మాట్లాడారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయుడికి ఆర్థిక సాయం.



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): గోస్పాడు మండలం ఎం. చింతకుంట్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రవికుమార్ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ప్యాపిలి యుటిఎఫ్ నాయకులు.ఊపిరితిత్తుల అనారోగ్యకారణాల రీత్యా సుమారు 50 లక్షల రూపాయల దాకా ఖర్చు అవుతుందని నుండి ఆర్థిక సహకారం కావాలని జిల్లా నాయకత్వాన్ని కోరగా యుటిఎఫ్ పిలుపు నివ్వడం జరిగింది జిల్లా అధ్యక్ధుడు పి.వి.ప్రసాద్ తెలియజేశారు..ప్యాపిలి యుటిఎఫ్ నాయకులు వారి మండలంలో ఉపాధ్యాయుల నుండి వసూలు చేసిన 30,000 వేల రూపాయల నగదును శనివారం వారి ఇంటివెళ్లి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ధుడు పి.వి.ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు.ఇదే కాకుండా 20,000 వేల రూపాయల దాకా పోన్ పే రూపంలో పంపడం జరిగింది అని తెలిపారు.జిల్లా మొత్తం మీద కూడా చాలా మంది ఉపాధ్యాయులు యుటిఎఫ్ పిలుపు ద్వారా పోన్ పే చేస్తున్నారు అని ఇంకా చాలా మంది డైరెక్ట్ గా వారి నెంబర్ కు పంపుతున్నారు జిల్లా అధ్యక్ధుడు పి.వి.ప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్యాపిలి మండల నాయకులు అధ్యక్షుడు రమేష్ నాయుడు,లతీఫ్,మదన గోపాల్,వెంకటేశ్వరావ్, అరవింద్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకృష్ణ జన్మాష్టమి శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న శ్రీకృష్ణ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక పూజలు చేయించారు.ముందుగా శ్రీకృష్ణ స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిర్రి.నాగేశ్వరరావు,యువజన విభాగం కమిటీ కార్యదర్శి కంతా ఉదయ్ కుమార్,రామచంద్రా రెడ్డి,మాజీ బోర్డు మెంబర్స్ మున్నా రాయల్,జై శ్యామ్ రాయల్,నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, పీఎం చంద్ర,పెరుమాల చౌదరి,జీవీకే రెడ్డి,మనీ,రాము,శ్రీకాళహస్తి యాదవ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం డివిజన్ ఇంచార్జ్ ఆగస్టు 16 (శుభోదయం న్యూస్) : జంగారెడ్డిగూడెం మండలంగురవాయిగూడెం గ్రామములో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారికి శనివారం అభిషేకసేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖమండపం పై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. మద్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ 2,13,592/-లు సమకూరినది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు మరియు రేపు ఉదయం "గం.9.00 లకు హనుమద్ హెూమం" నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## శ్రీ కృష్ణాష్టమి సందర్బంగా ఉట్టి కార్యక్రమంలో పాల్గున్న టిటిడి పాలకమండలి సభ్యులు శ్రీ జంగా కృష్ణమూర్తి



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం నందు శ్రీ కృష్ణాష్టమి సందర్బంగా ముందుగా పట్టణంలోని



గంగమ్మ తల్లిని దర్శించుకొని దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన టిటిడి పాలకమండలి సభ్యులు శ్రీ జంగా కృష్ణమూర్తి, పిడుగురాళ్ల జడ్పీటీసీ శ్రీ జంగా వెంకటకోటయ్య మరియు శ్రీ యరపతినేని నిఖిల్. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ యాదవ సోదరులు మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర మరబోట్ల నిరోధానికి పార్లమెంటులో చట్టం చేయాలి మత్స్యకారుల ఐఖ్య వేదిక





బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఆవరణలో శనివారంసాయంత్రం తిరుపతి,నెల్లూరు,ప్రకాశం,బాపట్ల జిల్లాల మత్స్యకారఐక్యవేదిక నాయకులు అంతరాష్ట్రమరబోట్ల నిషేదానికిచేపట్టవలసిన కార్యాచరణపైసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ,తమిళనాడు ప్రాంతానికి చెందినకరైకల్,చెన్నై, కడలూరు,పాండిచ్చేరిమత్స్యకారులు పెద్దపెద్దమరబోట్లతో ఆంధ్రతీర ప్రాంతానికి అతిసమీపంలోచేపల వేటసాగించి తమప్రాంత మత్స్యకారులనుతీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు.ఇదే క్రమంలో15 రోజులక్రితం మైపాడు కృష్ణాపురంవద్దవేటసాగిస్తున్న కడలూరుకుచెందినమరబోటునుస్థానిక మత్స్యకారులు ప్రాణాలకుతెగించి పట్టుకున్నారు. దానినిప్రస్తుతం బోగోలుమండలంలోని జువ్వలదిన్నెఫిషింగ్ హార్బర్ లో భద్రపరిచారు. దానివిలువ వేటసామగ్రితోకలిపిసుమారురెండు కోట్లుఉంటుంది. గతంలోతీరప్రాంతసరిహద్దులపై ఎన్నిచట్టాలుఏర్పాటు చేసినప్పటికీ దానినిఅతిక్రమించి తమిళప్రాంతానికిచెందిన మత్స్యకారులుఆంధ్రాలోవేట కొనసాగిస్తున్నారని,తద్వారా ఆంధ్రప్రాంతానికిచెందినమత్స్యకారులు ఆర్థికంగాతీవ్రంగా నష్టపోతున్నారన్నారు.మరబోటును పట్టుకున్న తరువాత 15రోజులనుండి పెద్దబోట్లుఈప్రాంతంలోవేటచేయకపోవడంతో మాత్స్యసంపదబాగాఅభివృద్ధి చెందిందన్నారు.అక్రమవేట విషయమైపలుమార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు.మరబోటును పట్టుకున్న తరువాతనెల్లూరు, ప్రకాశంజిల్లాలకుపెద్దబోట్లువేటకు రావడంలేదని, బాపట్ల,తిరుపతి జిల్లాలలోవారువేటసాగిస్తున్నా రన్నారు. అందుకనేఆప్రాంత మత్స్యకారులను సమన్వయపరిచి ఆంధ్రప్రాంతంలోనికి తమిళ మత్స్యకారులురాకుండాచర్యలు చేపట్టేలాఅధికారులు, ప్రజా ప్రతినిధులపై ఒత్తిడిపెంచి పార్లమెంటులోచట్టం చేయించాల్సినఅవసరంఉందని అందుకు అవసరమైననిధులు, విధులవిషయమైచర్చించేందుకు శనివారం సమావేశం ఏర్పాటు చేయయడంజరిగిందన్నారు.పైకార్యక్రమంలోనాలుగుజిల్లాల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా జంగంపల్లి శంకర్ గౌడ్ నియామకం



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 16:- భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా చేరి రెండు పర్యాయాలు మున్సిపాలిటీ అధ్యక్షులుగా పనిచేసిన బిజెపి సీనియర్ నాయకులు రామాయంపేట పట్టణానికి చెందిన జంగంపల్లి శంకర్ గౌడ్ ను మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా శనివారం నాడు మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు తనపై నమ్మకంతో నియమించినందుకు పార్టీ సిద్ధాంతాలకు తాను పూర్తిగా కట్టుబడి నీతి నిజాయితీగా నిబద్ధత కలిగి చిత్తశుద్ధితో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తాను పరిష్కారం చేసే దిశగా పని చేస్తానని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తాను సహచర నాయకులు కార్యకర్తలతో కలసికట్టుగా మండలంలోని గ్రామాలలో పర్యటిస్తూ పనిచేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి చేరవేస్తానని పేర్కొన్నారు.తాను జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో




భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ మరియు నిజాంపేట మండల అధ్యక్షులు చిమ్మనమైన చంద్రశేఖర్, రామాయంపేట మండల అధ్యక్షులు గొల్లపల్లి నవీన్ కుమార్ గౌడ్,రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా పుష్పార్చన కార్యక్రమం



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 16:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో శ్రావణమాస ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.శ్రావణమాసం నాలుగవ శనివారం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా పుష్పార్చన కార్యక్రమం జరిగింది.ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి,అష్టోత్తర శతనామావళితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు అలంకరించి,రంగురంగుల పూలమాలతో ముస్తాబు చేశారు.ధూప దీప నైవేద్యాలతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో స్వామివారికి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించగా,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు తెలిపారు.

## వివాహ మహొత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామంలో "బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు అదేవిధంగా పడమటి బొమ్మలాపురంలో ఇటీవల యాక్సిడెంట్ జరిగి శాస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి




తీసుకుంటున్న ఈదర సుధాకర్ ని పరామర్శించిన శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ అలాగే పడమటి బొమ్మలాపురంలో బొచ్చు సత్యనారాయణ రెడ్డి కుమారుడు రామచంద్రారెడ్డి వివాహ మహొత్సవములో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ అలాగే పడమటి బొమ్మలాపురంలో సింగా వారి వివాహ మహొత్సవం సందర్భంగా వారి ఇంటికి వెళ్లి నూతన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో దోర్నాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి అలాగే దోర్నాల మండల ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు అందరూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి బంగారం కానుకగా ఇచ్చిన గాలి పవన్ కుమార్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) వరికుంటపాడు మండలం వైకుంఠ పురం గ్రామం లో వెలసి ఉన్నటువంటి శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కు సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపుడు అయిన వెంకటేశ్వరస్వామి వారి బంగారు కిరీటం కొరకు స్వామివారికి (11 గ్రాముల) బంగారం విరాళం ఇచ్చిన పామూరు గ్రామ వాస్తవులు డాక్యుమెంట్ రైటర్ గాలి వెంకట పవన్ కుమార్ ఇవ్వడం జరిగినది.

## వైస్ ఏఎంసీ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన.. ఉప్పలపాటి హరిబాబు, మెంట నరసింహారావు, నర్సింగ్ సాంబయ్య



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా పాలపర్తి వెంకటేశ్వర్లు శుక్రవారం అధికార బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక పామూరు పట్టణం సింగల్ విండో ఆఫీస్ నందు శాలువా తో పాలపర్తి వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రహీముల్లా, సొసైటీ చైర్మన్ పాలపర్తి రమణయ్య,సోమిశెట్టి నారాయణ, తడికి మల్ల సుబ్బారావు, పాయల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీబీఐటీలో ఈ నెల 20న మొదటి సంవత్సరం బి.ఇ./బి.టెక్ విద్యార్థుల కోసం ఒరియంటేషన్ కార్యక్రమం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): గండిపేటలోని చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ విద్యా సంవత్సరం 2025-26లో కన్వీనర్ మరియు మేనేజ్‌మెంట్ కోటాల ద్వారా ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం బి.ఇ./బి.టెక్ విద్యార్థులందరికీ స్టూడెంట్ ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనుంది. ఈ కార్యక్రమం ఈ నెల అనగా ఆగస్టు 20 (బుధవారం) ఉదయం 10:00 గంటల నుండి సీబీఐటీ క్రికెట్ గ్రౌండ్, కొకాపేట్, గండిపేట, హైదరాబాద్ లో జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు/గార్డియన్లకు సీబీఐటీ విద్యా వాతావరణం, విలువలు మరియు అవకాశాలను పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉదయం ప్రారంభ కార్యక్రమం అనంతరం, మధ్యాహ్నం 1:00 గంటల నుండి 2:00 గంటల వరకు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులందరికీ పార్కింగ్ ప్రాంతంలో భోజన వసతి కల్పించబడుతుంది. తర్వాత మధ్యాహ్నం 2:00 గంటల నుండి సంబంధిత విభాగాధిపతులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు విభాగ సంబంధిత కార్యకలాపాలు మరియు అకడమిక్ ఫ్రేమ్‌వర్క్ వివరాలను అందించనున్నారు. అదనంగా, నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులందరూ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ లో తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా సూచించబడింది. వర్షం పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, పాల్గొనే వారు రైన్‌కోట్లు వంటి వర్షరక్షణ వస్తువులు వెంట తెచ్చుకోవాలని ఇన్స్టిట్యూట్ సూచించింది.

## శ్రీ వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో చీరాలలోని వాసవి హైస్కూల్ ఆవరణలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు



చీరాల, (శుభోదయం న్యూస్): హిందూ చైతన్య వేదిక, చీరాల గో పరిరక్షణ సమితి పరివేక్షణలో శ్రీ వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో చీరాలలోని వాసవి హైస్కూల్ ఆవరణలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి మిత్ర మండలి కన్వీనర్ డాక్టర్ శబరి టీపీసీ గుప్త మాట్లాడుతూ శ్రీకృష్ణ నునీ జన్మదిన సందర్భంగా మొదట శ్రీకృష్ణుడికి పూజ మరియు గోపూ పూజ మరియు గోపికలతో కోలాటం అనంతరం ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించామని ఇందులో మహిళలు మరియు పిల్లలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తెలిపిన విధంగా ధర్మానీ నమ్మి ఆచరిస్తే ,ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని, కలియుగంలో శ్రీకృష్ణ చైతన్యంతో ఏ సమస్యనైనా దాటవచ్చు అని తెలిపేరు. ఈ కార్యక్రమంలో,వాసవి ఉంటుకూరి వెంకట రావు, అమర సూర్య కుమారి,హిందూ చేతన వేదిక చీరాల నియోజకవర్గ ప్రముఖ డాక్టర్ తాడివలస దేవరాజు , డివిడి వరప్రసాద్ ప్రసాద్ , చీరాల గో పరిరక్షణ సమితి బాలాజీ గుమ్మ, రాము సొంటేనం, శ్రీనివాస్ పాతాళం, అయ్యప్ప, శెట్టి, మువ్వల శివ ప్రసాద్ రావు, పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : విజయవాడ రూరల్ మండలం, ఎనికెపాడు గ్రామంలోని జెండాల చెట్టు సెంటర్ వద్ద స్థానిక యాదవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ



కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్నందుకు శనివారం సాయంత్రం గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు ఆలయ కమిటీ సభ్యులు యాదవ యూత్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కృష్ణయ్య ను దర్శించుకున్న యార్లగడ్డ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులతోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## : కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం మండలం, గన్నవరం గ్రామంలోని స్థానిక యాదవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన



శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్నందుకు శనివారం సాయంత్రం గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు ఆలయ కమిటీ సభ్యులు యాదవ యూత్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కృష్ణయ్య ను దర్శించుకున్న యార్లగడ్డ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులతోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేసిన

తోట రవికుమార్, కొండా నరసింహులు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా పాలపర్తి వెంకటేశ్వర్లు శుక్రవారం అధికార బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక పామూరు పట్టణం సింగల్ విండో ఆఫీస్ నందు శాలువా తో పాలపర్తి వెంకటేశ్వర్లు ను తోట రవికుమార్ మరియు కొండా నరసింహులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పాలపర్తి రమణయ్య, గవర్నమెంట్ హై స్కూల్ చైర్మన్ గుత్తికొండలరావు, రావి గుంటపల్లి టిడిపి నాయకులు కంచర్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన... కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): చంద్రశేఖరపురం మండలం కంభంపాడు గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు ఆయన ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు రసూల్ కావేరి, అబ్బూరి శేషయ్య, గోగులపల్లి నారాయణ, బోల్ల నారాయణ, బోనం నారాయణ, వంకదారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలు నిర్వహించిన బండ్ల నారాయణ




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్) : శ్రీకృష్ణ అష్టమి సందర్భంగా స్థానిక మదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు బండ్ల నారాయణ పర్యవేక్షణలో శనివారం ఉట్టి కొట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉట్టి కొట్టిన భక్తులకు 500 నగదు బహూకరించిన బండ్ల నారాయణ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించారు.

## కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన పిడుగు శ్రీనివాసులు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కనిగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ప్రమాణ స్వీకారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ వార్డ్ నెంబర్ పిడుగు శ్రీనివాసులు పాల్గొని యారవ రమా శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పూల మొక్క బహుకరించారు.

## నార్సింగి శ్రీ సాయి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



పాపన్నపేట ఆగస్టు 16 శుభోదయం ప్రతినిధి: పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చిన్నారులు వేసిన వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నాయి. వర్ష ప్రభావం ఎక్కువ ఉండడంతో పాఠశాల యాజమాన్యం గోకుల అష్టమి వేడుకలు నార్సింగి ఫంక్షన్లో నిర్వహించారు. ఈ వేడుకలకు పాపన్నపేట, టేక్మాల్ మండలాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు, బ్రేక్ డాన్సులు, మహనీయుల వేషధారణలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా కృష్ణుడు గోపికలతో కలిసి ఉట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం భాస్కర్, నరేష్ ,మహేష్, శివ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వర్షం ఎక్కువ ఉన్నప్పటికీ కార్యక్రమాన్ని చేయించిన పాఠశాల యజమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్, యదులు, శ్రావణి, సింధూర, పూజ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి



కోదాడ, ఆగస్టు 16, (శుభోదయం న్యూస్): భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసం నందు ఏర్పాటు చేసినటువంటి వర్ధంతి వేడుకలను బిజెపి నాయకులు వాచ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. అటల్ బిహారీ వాజ్ పేయి భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా రాజకీయ నాయకుడిగా కవిగా రచయితగా వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి. ఆయన భారతీయ జనతా పార్టీ బిజెపి స్థాపక సభ్యుల్లో ఒకరు. రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువని గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయన ఒకరు. దాదాపు ఆరేళ్లపాటు ప్రధానిగా భారతదేశాన్ని పరిపాలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ రావు, రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, జిల్లా నాయకులు కట్కోజు నాగేంద్ర చారి, ఓరుగంటి పురుషోత్తం, మండల అధ్యక్షులు సతీష్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, జల్లా జనార్ధన్ రావు, సుధాకర్ రెడ్డి, చిలుకూరు మండలం ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్ రోడ్ సెంటర్ లో సర్దార్ గౌత లచ్చన్న జయంతి వేడుకలు

ఘనంగా జరిపిన జై గౌడ ఉద్యమ నాయకులు
బడుగు బలహీన వర్గాల నాయకులు
బాపట్ల జిల్లా ఉప్పాల మురళి



గౌడ్ (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం చిల్ రోడ్ లో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన, జై గౌడ్ ఉద్యమం నాయకులు %ం% బహుజన నాయకులు బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం చిల్ రోడ్ సెంటర్లో జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి %ం% బడుగు బలహీన వర్గాల జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ గౌత లచ్చన్న 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాము. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం నాయకులు వీరమల్లు కార్తీ గౌడ్ ఉప్పాల కృష్ణమూర్తి గౌడ్, మోర్ల సముద్రాలు గౌడ్, మన్యం నతానీలు, బహుజన సామాజిక పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు లీలా తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



గోరి కొత్తపల్లి మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో కేంద్రంలో స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎస్సై సాకాపురం దివ్య పాల్గొని, శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత ఉన్నత విద్య ,క్రీడలతో పాటు, భక్తి భావంతో ఆధ్యాత్మికత సంతరించుకునే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అలాగే స్నేహ యూత్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలు గా గ్రామంలో చేస్తున్న కార్యక్రమాలను యూత్ అధ్యక్షుడు ఆవుల రాజు ఎస్సై గారికి వివరించగా ఎస్సై అభినందించారు. అనంతరం స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్సైని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రఘుసాల తిరుపతి, స్నేహ యూత్ సీనియర్ సభ్యులు పకిడే కిరణ్, సుధనబోయిన విష్ణు యాదవ్, ఆకులవెంకటేష్,స్నేహ యూత్ మాజీ అధ్యక్షులు కట్ల ప్రకాష్, మాజీ ఉపాధ్యక్షులు నేరెళ్ల బిక్షపతి, స్నేహ యూత్ ఉపాధ్యక్షుడు పప్పుల యువరాజు, లింగంపల్లి కృష్ణ, పకిడే అనిల్,రఘుసాల శ్రీకాంత్, భట్టు సాయి,రఘుసాల సూర్యతేజ, పకిడే హరీశ్, ఆవుల పవన్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలకు కట్టుబడి ఉంటాం మన్యం నతానీలు



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు బిసి ఎస్సి, ఎస్టి మైనార్టీల జై గౌడ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అధ్యక్షులు మన్యం నతానీలు మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న స్వతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం నిరుపేదల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు, అటువంటి మహానుభావుడిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## వైన్స్ షాపులో దొంగతనం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 16: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో వైన్ షాప్‌లో దొంగతనం జరిగిన ఘటన వెలుగుచూసింది.రామాయంపేట పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉండే భరత్ కుమార్ గౌడ్ వృత్తి రీత్యా వైన్స్ బిజినెస్ ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 14వ తేదీ రాత్రి 10 గంటలకు షాప్ మూసివేసి వెళ్లగా,మరుసటి రోజు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం కారణంగా షాప్ తెరవలేదు.అయితే 16వ తేదీ ఉదయం 9 గంటలకు షాప్‌కు వచ్చేసరికి పర్మిట్ రూమ్ వెనుక డోర్ తాళం పగలగొట్టి,గోడకు కత్తులు,కట్టెలతో రంధ్రం చేసి లోపలికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించారని తెలిపారు.వైన్స్ షాప్‌లో నుంచి సుమారుగా 2000 రూపాయల నగదు,రెండు బీరు సీసాలను దొంగిలించారని పేర్కొన్నారు.ఈ ఘటనపై భారత్ కుమార్ గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలియపరచారు.

## మత్తు పదార్థాలపై యువతకు అవగాహన కల్పించిన ఎస్సై బాలరాజ్




రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 16: మెదక్ జిల్లా రామాయంపేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో యువత డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శనివారం నాడు మండల పరిధిలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ లో యువతకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న యువత ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలై అనారోగ్యాలకు గురి కాకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు.నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండకుండా వాటికి దగ్గరవుతున్నారని పేర్కొన్నారు.యువత మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు.దేశ భవిష్యత్ ను కుంగదీసే మత్తు పదార్థాలను ప్రతి ఒక్కరు అరికట్టేందుకు కృషిచేయాలని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం సరదగా మొదలై వ్యసనంలా మారి చివరకు జీవితాన్ని నాశనం చేస్తాయని పేర్కొన్నారు.డ్రగ్స్ గంజాయి మత్తులో యువత తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని మత్తు పదార్థాలు సేవించడం హానికరమని తెలిపారు.యువత మత్తు పదార్థాలు సేవించిన,అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువకులు పోలీసులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని

ప్రాథమిక సహకార సంఘాలు (పాక్స్), రాష్ట్ర సహకార, జిల్లా సహకార బ్యాంకుల పాలకవర్గ పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ హైదరాబాద్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,రమేష్ రెడ్డి, బోజా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి విగ్రహ ఆవిష్కరణ

తల్లాడ మండలం రామచంద్రాపురం లో ఈనెల అనగా ఆగస్టు 17 వ తేదీ నా శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనున్నది. రాజకీయంగా మరియు సాటి మనిషిగా ఆయన చేసినవి ఎన్నెన్నో. అప్పటికి ఇప్పటికీ ఎప్పటికైనా ఆయన చరిత్ర మరువరానిది. ఈ అశేషమైన కార్యక్రమానికి మధిర నియోజకవర్గం కాపు నాయకులు మరియు ప్రజలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మనవి.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మధిర నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ, మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు నీలం వెంకటేశ్వరరావు, టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ, ముదిగొండ మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి జానయ్య , చింతకాని మండల అధ్యక్షుడు తిరుపతి అంజయ్య, చింతకాని మండల మహిళా అధ్యక్షురాలు ధర్మపురి విజయలక్ష్మి,ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు కామిశెట్టి శ్రీను, బోనకల్ మండల అధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాసరావు మరియు ధర్మపురి వెంకటనారాయణ , శ్రీపాలిశెట్టి వెంకటరావు, సిధా కృష్ణ,తోట సాయి, మిరియాల సీతారామయ్య, తాంద్ర తిరుమల రావు, ధనిశెట్టి సంపత్ కుమార్, ఇల్లూరు నవీన్, చెన్నం స్వామి, గుర్రం సురేష్, గాజుల నాగేశ్వరరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి రాజా,లంకెమల్ల నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, పాలెపు వెంకటేశ్వరరావు కోరారు..

## స్వర్ణ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు, ఇన్ఫ్లో-అవుట్‌ఫ్లో పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి. జిల్లాతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ ప్రాజెక్టుతో పాటు గడ్డనవాగు, కడెం ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు చేరుతోందని కలెక్టర్ వెల్లడించారు. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారని వివరించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పశువుల కాపరులు, రైతులు, చేపలు పట్టే మత్స్యకారులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరించారు.ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి.వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9100577132 సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అనంతరం మలక్ చించోలి, వంజర్ గ్రామాల వాగు ప్రవాహాలను పరిశీలించి అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దారు శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- మంత్రి పొంగులేటి చొరవతో

లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు

పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలం,పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా కూసుమంచి మండలం, పరిధిలోని 90మంది లబ్ధిదారులకు సుమారు రూ. 30,29000/ లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు , కూసుమంచి మండలనాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది..

## మన గణపతి మట్టి గణపతే :

హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు "మన గణపతి మట్టి గణపతే" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రఘురామన్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ గారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి వాటిని నిమజ్జనం చేసినప్పుడు జరిగేటువంటి కాలుష్యాన్ని అరికట్టడానికి మనమందరం కూడా కృషి చేయాలి అని, అందుకోసం మనమందరం కూడా మట్టితో తయారు చేసిన విగ్రహాలని పూజించాలని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ మాట్లాడుతూ పెద్దపెద్ద గణేష్ మండపాలలో కూడా మట్టితో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి పర్యావరణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు. అలాగే మా సంస్థ పక్షాన వినాయక చవితి పండుగ రోజు 200 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని

## సోమశిల లో ఉచిత బస్సుపై మహిళలకు అవగాహన కల్పించిన కూటమి నాయకులు



నెల్లూరు (అనంతసాగరం) : నెలూరు జిల్లా అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్టు గ్రామం బస్టాండ్ సెంటర్లో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పై సోమశిల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరావు, సోమశిల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గుడిపాటి రవి, సోమిశెట్టి సుబ్బారావు, జనసేన నాయకులు ఎం కృష్ణ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణించాలంటే ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ గుర్తించే ఇతర కార్డులు, కార్డులపై మహిళల ఫోటో కచ్చితంగా ఉండాలని, ఒరిజినల్ కార్డులు కలిగి ఉండాలని, విద్యార్థులు అయితే పాఠశాలలో ఇచ్చిన ఐడి కార్డులు వెంట తెచ్చుకోవాలని మహిళలకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు. కూటమి నాయకులకు మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదుర్రులో ఉచిత కంటి వైద్య శిబిరం




కోనసీమ జిల్లా, : కోనసీమ జిల్లా ఆదుర్రులో అంజు కంటి ఆసుపత్రి –మామిడికుదురు శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ బళ్ళ శ్రీనివాసరావు శిబిరం ప్రారంభించారు. డాక్టర్ తేజా 43మందికి కంటి పరీక్షలుచేయగా 14మందికి కళ్ళజోళ్ళు,11మందికి ఆపరేషన్లుగా నిర్ధారించారు. ఈ వైద్య శిబిరంలోఆయుష్ నాగేశ్వరరావు,చక్రధర్,భవానిఫాల్గొన్నారు.

## అమలాపురం ప్రెస్ క్లబ్ లో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




కోనసీమ జిల్లా,: డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు భవన్ " అమలాపురం ప్రెస్ క్లబ్ "లో 79వస్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీయూ డబ్ల్యూజే అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మందేల నాగ వెంకట ప్రసాద్ (బాబీ ) త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్య నారాయణ,మాజీ అధ్యక్షులు రంబాల నాగ సత్యనారాయణ, గారపాటి పందుబాబు, బోయి రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎం డి బషీర్ ,కె.సుధీర్ ఎస్.హరి, పాత్రికేయులు పా ల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి



బాపట్ల జిల్లా, : సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివని, వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం ,సర్దార్ గౌతమ్ లచ్చన్న జయంతి సందర్భంగా బాపట్ల చీల్ రోడ్ లోని ఆయన విగ్రహానికి ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు, కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గౌతు లచ్చన్న సేవలు అపూర్వమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలు, జైలు జీవితం గడిపిన ఆయన నేటి తరానికి స్ఫూర్తిదాయకుడని అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడని ఆయన గుర్తుచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్యం సాధనలో చేసిన కృషికి గాను వారి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన లచ్చన్న నిజాయితీ, ధైర్యం, త్యాగం ప్రతి యువకుడికి ఆదర్శమని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడని గుర్తుచేశారు.ఈ సందర్భంగా బాపట్ల ఆర్డీవో గ్లోరియ మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బౌడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, డీపీవో ప్రభాకర్, డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ధర్మవరం నియోజకవర్గం ఆరోగ్యవంతమైన

## గ్రామీణ మోడల్ దిశగా ముందడుగు

**గరిసేనపల్లెలో వాటర్ ఏటీఎం ప్రారంభం.**
**సంస్కృతి సేవా సంస్థ–కోకో కోలా సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు**
**మంత్రి సతీమణి త్రివేణి చేతుల మీదుగా ప్రారంభం.**



బత్తలపల్లి, :- ధర్మవరం నియోజకవర్గాన్ని ఆరోగ్యవంతమైన గ్రామీణ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంకల్పబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో పరిశుద్ధ తాగునీరు కీలకపాత్ర పోషిస్తుందని భావించి, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి సరఫరా కోసం పలు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో, కోకో కోలా కంపెనీ సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా బత్తలపల్లి మండలంలోని గరిసేనపల్లె గ్రామంలో ఆధునిక వాటర్ ఏటీఎం ఏర్పాటు చేయబడింది. ఈ సదుపాయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి సతీమణి త్రివేణి శనివారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె, మాట్లాడుతూ... ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. దీని ద్వారా గ్రామ ప్రజలు పరిశుద్ధ నీటిని తక్కువ ఖర్చుతో పొందే అవకాశం లభిస్తుంది. ఇది ధర్మవరం నియోజకవర్గాన్ని హెల్తీ విలేజ్ మోడల్ గా తీర్చిదిద్దే దిశలో ఒక ముందడుగు అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి సదుపాయాలు గ్రామాల్లో విస్తృతంగా అందించాలని కోరారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశలో మరిన్ని ప్రాజెక్టులు త్వరలోనే ప్రారంభమవుతాయని శ్రీమతి త్రివేణి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ పబ్లిక్ అఫైర్స్ అండ్ కమ్యూనికేషన్స్ శివారెడ్డి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వినయ్ శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణశ్రీ, కంచం లీలావతి, మండల అధ్యక్షులు భాస్కర్, వీరనారప్ప, సచివాలయం సెక్రెటరీ భారతి, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి :: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి . రవి



పల్నాడు జిల్లా,: భారీ వర్షాలు , వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి అన్నారు శనివారం ఆయన జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ తో కలిసి పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతంలోని ఇండ్లను సందర్శించారు సిబ్బందికి అనేకమైన సూచనలు అందజేశారు అనంతరం హసనాబాద్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాన్ని పరిశీలించారు వరద ప్రభావిత ప్రాంతంలో నిర్వహిస్తున్న పారిశుధ్యం దోమల నివారణ చర్యలను ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించారు వరద నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయించారు గర్భిణీలకు పిల్లలకు తక్షణమే వైద్య సేవలు అందించాలన్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు వర్షాకాలం నేపథ్యంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి అవసరమైన తక్షణ చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి మొగల్ సుభాన్ బేగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ భూలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు ప్రేమ రాజ్ ప్రహ్లాద్ అనుపమ, ఆశా కార్యకర్తలు త్రివేణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు

### హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గుర్రంకొండ, : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్,తరిగొండలోవిద్యార్థులు, పిల్లలు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. కార్యక్రమం జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమై,దేశభక్తిగీతాలు, ప్రసంగాలతో దేశ స్వాతంత్ర్యం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించింది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అయిన ఆనంద్, రాజశేఖర్, యతీశ్, శ్రవణ్,ముఖేష్,కార్తీక్, సురేంద్ర, నాగేశ్, రాజు, గణేష్ పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలు ఐక్యత, దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవ భావాలను ప్రతిబింబించాయి. కార్యక్రమం దేశాభివృద్ధి,శ్రేయస్సుకోసం హృదయపూర్వక శుభాకాంక్షలతో కార్యక్రమం ముగిసింది.

## అద్దంకి వెంకటేశ్వర్లుకు పోలీస్ మోడల్ ఫర్ మెమోరియస్ సర్వీస్



బాపట్ల జిల్లా, : పోలీస్ మెడల్ ఫర్ మెమోరియల్ సర్వీసు అవార్డును అద్దంకి వెంకటేశ్వర్లు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి అందుకున్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ఒంగోలు పీటీసీలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా హోదాలో ఉద్యోగ విరమణ చేశారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం పులిగడ్డవారిపాలేనికి చెందిన ఆయన కానిస్టేబుల్‌గా 1983లో ఉద్యోగంలో చేరిన ఆయన అంచలచెలుగా ఎదిగారు. ఉద్యోగ సమయంలో 205 రివార్డులతో పాటు ఉత్తమ సేవా పతకం, అతిఉత్కృష్ట(సెంట్రల్‌హెూం మినిస్టర్ మెడల్), ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. ముఖ్యంగా లాలాపేటలో దొంగనోట్ల కేసు, గోల్డ్ కుంభకోణం, ఎర్రచందనం దుంగల వంటి పలు కేసులను ఛేదించడంలో కీలకంగా పనిచేశారు. పల్నాడు ప్రాంతంలో పనిచేసిన కాలంలో నక్సలైట్ల కేసులో చురుకుగా పనిచేసి పలువురి అరెస్ట్ చేశారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి వారి భవిష్యత్‌కు బంగారు బాట వేశారు. ఉద్యోగ సమయంలో పనిచేసిన ప్రాంతంలో పేద విద్యార్థులను గుర్తించి పూర్తి స్థాయిలో చదివించారు. అందులో ఇప్పుడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. 2003 మెట్టగౌడపాలెం ఇంజినీరింగ్ విద్యార్థిని దత్తత తీసుకుని పూర్తిగా ఆర్థిక సాయం అందించారు. 2012లో ఐలవరం గ్రామంలో ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సాయం, భట్టిప్రోలులో ఎస్ఐగా పనిచేస్తున్న సమయంలో వెల్లటూరులో తండ్రి అప్పుల ఊబిలో చిక్కుకుని చనిపోతే కూతురుని చదివించగా ప్రస్తుతం పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. అదే విధంగా 2018లో దాచేపల్లిలో ఓ బాలికను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివించారు. మానవత్వం చాటుకున్న పోలీస్‌గా నిలిచారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పామిడి, ,: పామిడి పట్టణంలో ప్రబోధ సేవసమితి, ఇందుజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన కూటిరం లో కృష్ణుని ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు చేసారు,అన్నదానం చేశారు. తరువాత "ఊరు ఎరిగింపు "కార్యక్రమం నిర్వహించారు. బాలలకు యశోద, కృష్ణ అలంకరణ తో తీర్చి దిద్ది కృష్ణుని విగ్రహం ముందు నృత్యం చేస్తూ మేళా తాలలతో ఊరేగింపు జరిపారు. అడుగడున భక్తులు స్వామి వారికీ పూవులు సమర్పించారు. త్రయిత సిద్ధాంతం ప్రకారం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేసారు.

### గుండు బోయిన కిషోర్ కు ఎస్పీ చేతుల మీదుగా

## ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంసా పత్రం



నెల్లూరు (అనంతసాగరం) : నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన గుండు బోయిన కిషోర్ కు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నెల్లూరు పోలీస్ పేరేడ్ క్రీడా మైదానంలో కలువాయి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు ఉన్నారు. కలువాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు గాను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ చేతుల మీదుగా ఉత్తమ కానిస్టేబుల్ గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండు బోయిన కిషోర్ కుటుంబ సభ్యులు హాజరై ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంసా పత్రం అందుకున్న కిషోర్ ను అభినందించారు. ఈ విషయమై గుండు బోయిన వెంకటరమణ మాట్లాడుతూ మా సోదరుడు గుండుబోయిన కిషోర్ మొదటి నుండి క్రమశిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ తన విధి నిర్వహణలో ఎంతో నిజాయితీగా విధులను నిర్వహిస్తూ ఉంటారు అని చెప్పారు. ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంసా పత్రం అందుకున్న కిషోర్ ను నెల్లూరు జిల్లా హ్యూమన్ రైట్స్ అండ్ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కానగల వెంకట రమణయ్య పాటు కలువాయి, అనంతసాగరం మండలాల స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు మరియు తన తోటి పనిచేస్తూన్న పోలీస్ సిబ్బంది ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంసా పత్రం అందుకున్న గుండు బోయిన కిషోర్ ను అభినందనలు తెలిపారు.

## నాగార్జునసాగర్ కు జలకళ... భారీగా తరలివస్తున్న పర్యాటకులు

**నాగార్జున సాగర్‌కు భారీగా పెరిగిన వరద ప్రవాహం**
**5 అడుగుల మేర 20 క్రస్ట్ గేట్ల ఎత్తివేత**
**దిగువకు 1.40 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల**
**జలసౌందర్యాన్ని చూసేందుకు పోటెత్తిన పర్యాటకులు**
**వారాంతం కావడంతో భారీగా సందర్శకుల రద్దీ**
**ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన పోలీసులు**



నాగార్జునసాగర్: వరుస సెలవులు రావడంతో నాగార్జున సాగర్ వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం నిండుకుండలా మారింది. అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో, ఆ జలసౌందర్యాన్ని కళ్లారా చూసేందుకు సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్న దృశ్యాలను తమ కెమెరాలలో బంధిస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం అధికంగా ఉండటంతో, ప్రాజెక్టు అధికారులు శనివారం నాడు జలాశయానికి చెందిన 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తారు. దీని ద్వారా స్పిల్‌వే నుంచి సుమారు 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గేట్ల నుంచి ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణా జలాలు కనువిందు చేశాయి. పర్యాటకులు ఒకేసారి పెద్ద సంఖ్యలో వాహనాల్లో రావడంతో నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనాలు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటి ఉద్ధృతి..

**రెండు రోజుల క్రితం 16 అడుగుల వద్ద నీటిమట్టం**
**శనివారం సాయంత్రానికి 29 అడుగులకు చేరిన నీటిమట్టం**
**స్నానమాచరించే భక్తులు లోపలకు వెళ్లవద్దని హెచ్చరిక**



భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం సాయంత్రానికి గోదావరి నీటి మట్టం 29.6 అడుగులు దాటి ప్రవహిస్తోంది. రెండు రోజుల క్రితం 16 అడుగుల మేర ఉన్న గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతూ 29 అడుగులు దాటింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల భద్రాచలం వద్ద ఇంకా నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. భద్రాచలం వద్ద నదిలో స్నానమాచరించే భక్తులు నది లోపలకి వెళ్లకుండా ఒడ్డునే ఉండి స్నానమాచరించాలని ఆదేశాలు జారీ చేశారు. నది వద్ద లాంచీలు, పడవలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.